# తరంగిణి

## తెలుగు వెలుగు

*ఉగాది 2013 సంచిక*



**విజయ నామ సంవత్సర**

**ఉగాది శుభాకాంక్షలు!**

ఓం గణేశాయ నమః



తరంగిణి ప్రేక్షకులందరికీ

విజయనామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

తెలుపుకొంటూ ... మీ

Keshav & Deepthi Reddy

# విజయ నామ సంవత్సర శుభాకాంక్షలు!



ప్రచురణ : ద్విసాంవత్సరిక పత్రిక

మూల్యము: అమూల్యము!

## తరంగిణి కార్యవర్గ సభ్యులు :

- RAMAN ABBU
- RAM NANDRA
- RAJU KUNAPARAJU
- RAO AVANTHSA
- RAMANA NAGISETTY

# సంపాదకీయం

**"తమ సంస్కృతిని ప్రేమించుకోలేని జాతిని ప్రపంచం ఏమాత్రం గౌరవించదు" అని పెద్దల ఉవాచ!**

తెలుగువారు మాత్రం తమ జాతిని, తమ తేనేలొలికే భాషని, తమకే సొంతమైన ఉగాది లాంటి పండుగలని అత్యధికంగా ప్రేమిస్తారు. అంతే కాకుండా, సాటి తెలుగువారితో కలిసి ఇలా ఒకే వేదికపైన తమకెంతో ప్రీతిపాత్రమైన పండుగ సంబరాలు జరుపుకునే సంప్రదాయాన్ని ఎంతో గౌరవిస్తున్నారు. ఆ గౌరవమే దినదిన ప్రవర్ధమానమవుతున్న సభ్యుల సంఖ్య రూపంలో తరంగిణి లాంటి సంస్థకు అవధులు లేని బలాన్ని చేకూరుస్తుంది!

చక్కటి వీనులవిందైన సంగీతం, అద్భుతమైన నాట్యాలు, మిగతా ఎన్నో రకాల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలతో జరిగే ఈ ఉగాది వేడుకలలో పాల్గొంటున్న పెద్దలకూ, చిన్నారులకూ, చిన్నారులను ప్రోత్సహించే తల్లిదండ్రులకూ అభినందనలు మరియు వేడుకలకు వన్నె తెస్తున్నందుకు గానూ ధన్యవాదాలు!

మే 18, 2013 న తరంగిణి నిర్వహిస్తున్న విజయనామ సంవత్సర ఉగాది వేడుకలకు శుభస్వాగతం! తరంగిణి ని ప్రోత్సహిస్తున్న సభ్యులకు, ప్రకటనకర్తలకు, కార్యకర్తలకు మరియు శ్రేయోభిలాషులకు ఈ విజయనామ సంవత్సరం ఎన్నో నూతన విజయాలను చేకూర్చాలని ఆశిస్తూ తరంగిణి యొక్క ఉగాది శుభాకాంక్షలు! విజయోస్తు!!

ఈ తెలుగువెలుగు సంచికపై మీ అమూల్యమైన అభిప్రాయాలను, ప్రచురణార్థం రచనలను info@tarangini.org కి పంపగలరు.

**సంపాదకురాలు : దీప్తిశ్రీనివాస్ పెండ్యాల.**

**సలహాలు&సహాయకులు : తరంగిణి కార్యవర్గ సభ్యులు.**

**Editor-in-chief: Deepthi Srinivas Pendyala**

**Suggestions & Support: TARANGiNi Committee Members.**

**Contact: info@tarangini.org**

**www.tarangini.org**

# ఈ సంచిక లో ....


* ఉగాది కార్యక్రమ వివరాలు –

-(PROGRAM SCHEDULE)...

* వైభవవర్ణాల వసంతం!...

* తెలుగు సంవత్సరాలు ....

* చిన్నారి లోకం (Kids Special) ....

* సాహితి

  - రానీ క్రోధాన్ని (కవిత)...
  - కాదేదీ అనర్హం (హాస్య కథ)...

రమణీయం...ఈ తరంగణీయం...

-(Photo Gallery)

తరుణీ తరంగిణి!

# UGADI - 2013

# EVENT PROGRAM SCHEDULE

**Welcome address**

- Deepthi Srinivas Pendyala

**Sthothramulu / Slokalu**
Pallavi Panyala

- Mahathi Shraddha Panyala
- Medhini Shriya Panyala
- Rhushath Reddy Panyala

**Mooshika Vahanam-classical**
Vamsi Chittej/Saritha Nandra

- Anisha Nandra
- Sritanvi Devineni
- Sumedha Kommuru
- Swathi Reddy

**Prayer / Song / Ugadhi Questions**

Radhika Ramanuja Dasi

- Amuktha
- Adarsh
- Avinash
- Harshitha
- Kalpak
- Nitya
- Pardhasaradhi
- Pranav
- Rahul
- Reva
- Sanjana
- Sarvesh
- Tanvi
- Vishaal
- Viswanath

**Prayer / Ugadi skit / Song**

Radhika Ramanuja Dasi
/Madhuri Kunaparaju

- Aamuktha
- Adarsh
- Avanish
- Harshita
- Kalpak
- Nitya
- Pardhasaradhi
- Pranav
- Reva
- Sanjana
- Sarvesh
- Srujay
- Tanvi
- Vishaal
- Viswanath

**Cool Gang**

Madhuri Reddy
/Rajani Konda

- Aditi Talusani
- Avaneesh Konda
- Chinmay Machavaran
- Sahithi Bhagavatula
- Saketh Kalikiri
- Tanvi Talusani

**MUVVALA SAVVADI**

PHANE JAYANTHI SEN

- Basava Manasi Kanna
- Haarika Ravipati
- Kavya Kudalkar
- Ruchi Kudalkar
- Vahini Baratam
- Veena Ganti
- Vindhya Ganti

**Ye cheekati cherapani kalale kanaali**
( Happy Days)
Gayathri Devarakonda

- Devya Nayudigari
- Haran Mahesh
- Hymesh Reedy
- Kanishik Devarakonda
- Maaya Nair
- Mansi Vadyala

**Standup Comedy ABCD**

**Sudhakar Pemmaraju**

- Ananya Annapantula
- Ashutosh Annapantula
- Sudhakar Penmmaraj

**Happy Mothers day**

Mamatha Gudimalla/

Sowmya kommuru

- Aadya Gujja
- Aashritha Kondapalli
- Abhinav Chaladi
- Hitesh Burada
- Nimisha Ambati
- Ruha Kommanagiri
- Shriya Pendyala
- Snehal Mishra
- Srihan Vemuru
- Suyasha Kommuru
- Yashita Bobba

**Pilla Cinderella - Pillodu Greeku Veerudu**

Pallavi Panyala /Kavitha Reddy

- Aneesh Polaki
- Anisha Nandra
- Rhushath Reddy Panyala
- Ronith Abbu
- Swathi Reddy
- Varsha Battina"

**We are the robots**

Shailaja Akunuru

- Amrith Raj Akula
- Arnav Komaragiri
- Ashutosh Annapantula
- Nishant Kondragunta
- Srijan Kalva
- Vaibhav Cherukuri

**Aananda Narthana Ganapathi**

Anupa Mirle/ Mamatha Kattamuri

- Jenice Mario
- Loga Iyer
- Nikhila Kattamuri
- Shruthi Rajaram

**Super stars**

Sirisha Kothapalli/ All parents

- Kushal Kothapalli
- Nikil Prabhakar
- Saketh Nallapaty
- Tanush Duggisani"

**Ye Pilla Ye Pillado**

Lakshmi Uppuganti/Swapna Yaskhi

- Abhinav Pullabhotla
- Anvit Kamineni
- Sahasra Uppuganti
- Shravya kundety
- Sritanvi Devineni
- Taman Yaskhi

**Ye Pilla Ye Pillado**

Lakshmi Uppuganti/Swapna Yaskhi

- Abhinav Pullabhotla
- Anvit Kamineni
- Sahasra Uppuganti
- Shravya kundety
- Sritanvi Devineni
- Taman Yaskhi

**Fusion Girls**

**Soumya/ Rithu**

Avani Kondragunta

- Alekhya Kondragunta
- Rithu Rajagopala
- Soumya Vytla

**Kathak Dance**

Nishidha Koneru/Rajitha Koneru

- Ahilya Bali
- Nishidha Koneru

**Disco Dancers**

Mamatha Gudimalla/

Madhuri Kunaparaju

- Aahana Katneni
- Amuktha Boyinepally
- Harshita Uppuganti
- Manasvi Guduru
- Neha Gunda
- Niraj Koneru
- Nishi Gandra
- Pranav Cherukuri
- Pranav Reddy Purma
- Rajeev Kunapraju
- Sahithi Maruthi Pavan
- Sonali Reddy Dasari"

**Desi Girl & Barso re medley**

Rama Mamidi

- Mansi Mamidi
- Pooja Nayudigari
- Spandana Grandhi

**Natanam Adina**

Anupa Mirle/ Madhuri Kunaparaju

- Madhuri Kunaparaju
- Sailaja Akunuru

**Hindi Fusion**

Sneha Madulika Alekhya and Ananya Vinitha Madadi

- Alekhya Mannava
- Ananya Cherukuri
- Anusha Komaragiri
- Madhulika Kastury
- Sneha Reddy Kandi

**Balakanakamaya**

Vamsi Chittaj/Uma Mudili

- Ahaja Ampolu
- Deepthi Nune
- Meghna Kilaparthi
- Mounica Burada
- Sanjana Reddy Are

**Yuva samrat Nagarjuna Tribute**

Mamatha Gudimalla/ Saritha Nandra

- "Abhishek Nandra
- Kiran Boyinepally
- Ruthvik Abbu
- Sritej Devineni"

**Bollywood Mashup**

Nikki kesav

- Mallika Madugula
- Nikki Kesav

**Pelli Sandadi**

Mamatha Gudimalla

- Mamatha Gudimalla
- Abinesh Thota
- Akhilesh Ponna
- Alekhya Doguparthy
- Alekhya Mannava
- Ananya Cherukuri
- Anusha Komaragiri
- Bhanu Peddi
- Harish Luckshetty
- Jyothi Dasari
- Madhavi Abbu
- Madhavi Nallari
- Madhulika Kastury
- Megha Guntnur
- Nandini Tiru
- Nihar Kurapati
- Rajamouli Pasula
- Ram Nandra
- Saritha Nandra
- Sanjay Cherukuri
- Sneha Kandi
- Sowmya Kommuru
- Srikar Pasula
- Suvan Guduru
- Usha Polaki
- Vasavi Boyinepally
- Vimala Killi
- Vineet Prasad

**TARANGiNi, The Telugu Association of Greater Cincinnati**

**thank all our volunteers for their Contribution and time in TARANGiNi initiated activities!**

**Our events could not have been a great success without your help!**

**HAPPY UGADI!**

**--Team TARANGiNi**

# వైభవవర్ణాల వసంతఋతువు

ఋతువుల్లో రారాణి వసంతఋతువు. నిజమే కదా! అంతవరకూ, శిశిరఋతువులోని చలిప్రతాపానికి మోడుల్లా ఉన్న చెట్లన్నీ ఒక్కసారిగా వసంతం ఆరంభమవగానే మంత్రం వేసినట్టుగా కొత్త చిగుర్లతో చక్కటి శోభను సంతరించుకుంటాయి.

**వసంత ఋతువు రాగానే ప్రకృతి వర్ణాలన్నీ వసంతుడు (మన పిల్లల దృష్టిలో- స్ప్రింగ్ ఫెయిరీస్) ఒక్కసారి అలా అలవోకగా మార్చేసాడేమో అన్నట్టుగా పచ్చదనం ఆవరించుకుంటాయి. చూస్తుంటేనే పంచవన్నెల రంగులద్దుకుంటుంది ప్రకృతి కన్య! నూతనత్వానికి ఆరంభం ఇంతకన్నా అద్భుతంగా, వైభవంగా ఎలా ఉండగలదు మరి?!**



**అందుకేనేమో?! ఈ వసంతం లోనే మొదటి మాసమైన చైత్ర మాసపు తొలి ఘడియల్లోనే బ్రహ్మదేవుడు తన సృష్టి ని మొదలుపెట్టాడని ప్రతీతి**. ఇలా చైత్రమాసం లోని శుక్లపక్ష పాడ్యమి రోజే యుగానికి ఆది కనుక యుగాది గా భావిస్తారు. దాని వికృతి పదం ఉగాది అయ్యిందనే విషయం మనకు తెలిసిందే!

మరోవిధంగా 'యుగం' అంటే జంట అనే అర్థముంది. ఉత్తరాయనం, దక్షిణాయనం జంటగా కలిగిన సంవత్సరానికి 'ఆది' కనుక యుగాది అనబడుతుందనీ చెబుతారు.

ఇంతేకాక ఈ వసంతంలోని చైత్రశుద్ధ పాడ్యమి రోజే శ్రీరామునికి పట్టాభిషేకం జరిగిందనీ, అందుకే శ్రీరామ నవమి వరకూ 9రోజులపాటు వసంత నవరాత్రులు జరపడం ఆరంభమయ్యిందనీ పెద్దలు చెబుతుంటారు.

విక్రమాదిత్యుడు, శాలివాహనుడు పట్టాభిషిక్తులయ్యింది కూడా ఉగాది రోజేనని చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి.

ఇలాంటి విశిష్టత కలిగిన రోజైన ఉగాది రోజు నూతన సంవత్సరాది గనుక తెలుగు వారు ప్రత్యేక పూజలు చేస్తారు. ఉదయాన్నే రాబోయే సంవత్సరం దివ్యంగా ఉండాలని ఆశిస్తూ ఇష్ట దైవాన్ని ఆపై సూర్య భగవానుని ప్రార్ధిస్తారు. ఉగాది పచ్చడి ని నైవేద్యంగా పెడతారు.

ఉగాది పచ్చడి అంతరార్థం మనకు తెలిసిందే! ఐనా, గుర్తు చేసుకున్నప్పుడల్లా కొత్త భాష్యం స్ఫురిస్తూ, తెలీని సంయమనాన్ని మనస్సు సాధిస్తుంది. జీవితం లో మనిషి తన అనుభవంలోకి వచ్చే ప్రతీ భావాన్నీ, ఉద్వేగాన్నీ... అంటే సుఖ దు:ఖాలను,మమకార ఆగ్రహాలనూ, అంగీకార తిరస్కారాలనూ ఒకేరకంగా, సమాన భావంతో స్వీకరించాలని చెబుతూ తీపి, చేదు, వగరు, ఉప్పు, పులుపు, కారం అనే షడ్రుచులతో పోలుస్తారు! ఆయా రుచులను కలిగిన కొత్త బెల్లం, వేపపువ్వు, మామిడిపిందెలు, ఉప్పు, కొత్త-చింతపండు, కారం, కొబ్బరి వగైరా లను కలగలిపి చేసే ఉగాది పచ్చడి ఎంత రుచిగా ఉంటుందో ప్రతీ తెలుగింటికీ అనుభవేకవేద్యమే!

ఇలాంటి విషయాలు తలుచుకున్నా,తెలుసుకుంటున్నా...ఒక తినే పదార్థంలో ఇంతటి గొప్ప వేదాంత తత్వం(ఫిలాసఫీ)కేవలం మన సంస్కృతికే సాధ్యమా?! అనిపించక మానదు మరి!

తత్వం మాత్రమే కాక, ఆయుర్వేదం ప్రకారం కూడా శరీరానికి మేలు చేసే మేలు కలయిక ఈ పచ్చడి అనీ చెబుతారు! ఋతువు మారటం వల్ల, వాతావరణ మార్పు వల్ల సంభవించే కొన్ని వాత,పిత్త,కఫ దోషాలను తొలగిస్తుంది! కానీ ఒక్కరోజు మాత్రమే కాక వరుసగా వసంత నవరాత్రులలో రోజూ సేవించటం వలన ఈ ఫలితాన్ని పొందవచ్చని ఆయుర్వేద వైద్యులు సూచిస్తారు.



ఇక ఉగాది రోజు సాయంత్రాలు 'పంచాంగ శ్రవణం' వినటం లోని అంతరార్థం కూడా మానవాళి కి రానున్న కాలంలో గ్రహగతులు, వాటి ప్రభావం చెప్పటం, అవసరమైన చోట హెచ్చరికలు చేసి అప్రమత్తం చేయటమే!

విమర్శనాత్మక ధోరణి వదిలి శోధించి చూడగలిగితే మన శాస్త్రాల్లో సూచించిన ప్రతీ విధికీ , విధానానికీ ఏదో ఒక ప్రయోజనం ముడిపడే ఉంటుంది.

ఇలా వసంత ఋతువు మొదటి రోజు సంతరించుకున్న ప్రాధాన్యం వల్లే కావచ్చు. లేక కొమ్మా కొమ్మా విరబూసి పూలతో వనాలన్నీ పచ్చగా కనబడుతూ మనసుకి ఎనలేని ఆనందాన్ని కలిగించటం వలనే కావచ్చు, కారణమేదైనా... సాక్షాత్తూ విష్ణుమూర్తి కూడా తన శ్రీకృష్ణుడి అవతారం లో "ఋతూనాం కుసుమాకరః" అంటే ఋతువుల్లోకెల్లా ఉత్తమమైన వసంతఋతువు తానే అని తెలియజెప్పి వసంత ఋతువు గొప్పదనాన్ని మరింత పెంచాడు.



*******                By : Deepthi Srinivas Pendyala.



***త్వామష్ఠ శోక నరాభీష్ట***
***మధుమాస సముద్భవ|***
***నిబామి శోక సంతప్తాం***
***మమ శోకం సదా కురు||***

ఉగాది పచ్చడి సేవించే సమయంలో పై మంత్రం పఠించాలని శాస్త్రాలలో చెప్పబడింది. ఉగాది పచ్చడి ని శాస్త్రీయంగా ' అశోక కళికా ప్రాశనం' లేక 'నింబ కుసుమ భక్షణం' అని వ్యవహరిస్తారు.

***శ్రీ రామ రామ రామేతి రమే రామే మనోరమే|***
***సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే||***

**<u>సూక్ష్మంలో మోక్షం :</u>** విష్ణు సహస్రనామస్తోత్రం మొత్తం చదవకుండానే అంతటి ఫలితాన్ని ఈయగల శక్తి ఈ శ్లోకానికి ఉన్నదని శివుడు పార్వతితో చెప్పినట్టు పురాణాలు చెబుతున్నాయి.

దీనికి కారణం 'రామ ' అనే శబ్దానికి ఉన్న శక్తిగా వివరిస్తారు! 'రా' అనే అక్షరం ఉచ్చరించటం తో సకల పాపాలు నోటి ద్వారా బయటకి వెళ్ళటం జరుగుతుందనీ, 'మ ' అనే అక్షరం ఉచ్చరించటంతో బాహ్యమలినాలు ఏవీ తిరిగి ప్రవేశించవనీ...అలా పాప హరణ శక్తి ఉన్నందువల్లనే ఈ మంత్ర శక్తి అద్భుతమనీ పెద్దల ఉవాచ!

# తెలుగు సంవత్సరాలు:

**ఈ ఉగాది తో విజయనామ సంవత్సరం ఆరంభమయ్యింది. ఈ సందర్భంగా తెలుగు సంవత్సరాల క్రమం చూద్దాము. తెలుగు సంవత్సరాలు మొత్తం 60. ఒక వ్యక్తి తన జీవితకాలంలో 60 జన్మదినాల తర్వాత తను పుట్టిన సంవత్సరమును తిరిగి చేరుకున్నప్పుడు జరిపే ఉత్సవమే 'షష్ఠిపూర్తి మహోత్సవం'! మీ పుట్టిన సంవత్సరం యొక్క తెలుగు పేరును కనుక్కోమని పిల్లలకు చెప్పటం ద్వారా వారికీ తెలుగు సంవత్సరాలు పరిచయం చేయవచ్చు!**

| | | | |
|---|---|---|---|
| 1.ప్రభవ | 16.చిత్రభాను | 31.హేవిళంబి | 46.పరీధావి |
| 2.విభవ | 17.స్వభాను | 32.విళంబి | 47.ప్రమాదీచ |
| 3. శుక్ల | 18.తారణ | 33.వికారి | 48.ఆనంద |
| 4.ప్రమోదూత | 19.పార్థివ | 34.శార్వరి | 49.రాక్షస |
| 5.ప్రజోత్పత్తి | 20.వ్యయ | 35.ప్లవ | 50.అనల |
| 6.అంగీరస | 21.సర్వజిత్తు | 36.శుభకృతు | 51.పింగళ |
| 7.శ్రీముఖ | 22.సర్వధారి | 37.శోభకృతు | 52.కాళయుక్తి |
| 8.ముఖ | 23.విరోధి | 38.క్రోధి | 53.సిద్ధార్థి |
| 9.యువ | 24.వికృతి | 39.విశ్వావసు | 54.రౌద్రి |
| 10.ధాత | 25.ఖర | 40.పరాభవ | 55.దుర్మతి |
| 11.ఈశ్వర | 26.నందన | 41.ప్లవంగ | 56.దుందుభి |
| 12.బహుధాన్య | *27.విజయ* | 42.కీలక | 57.రుధిరోద్గారి |
| 13.ప్రమాది | 28.జయ | 43.సౌమ్య | 58.రక్తాక్షి |
| 14.విక్రమ | 29.మన్మధ | 44.సాధారణ | 59.క్రోధన |
| 15.వృష | 30.దుర్ముఖి | 45.విరోధికృతు | 60.అక్షయ |




# ఎవరు అసలు దోషి?! - కథ

శ్రీ కృష్ణదేవరాయలు (రాయల వారు) అనే రాజు యొక్క ఆస్థానంలో(ministry) తెనాలి రామకృష్ణ(రామలింగడు) అనే ఒక కవి(Poet) ఉండేవాడు. అతడు తెలివైనవాడే ఐనప్పటికీ తన చమత్కారమైన పనులతో (witty actions) అందరికీ నవ్వు కూడా తెప్పించేవాడు. అతడిని వికటకవి(jesting poet) అని పిలిచేవారు.

ఒకసారి రాయలవారి సభ(court)కు ఒక సమస్య వచ్చింది. నీలకంఠం, సోమయ్య అనే ఇద్దరు వర్తకులు(Businessmen) వచ్చి తమకు వచ్చిన పేచీ గురించి చెప్పారు. నీలకంఠం వాదన ఏంటంటే తాను ఒక ముఖ్యమైన(important) పని మీద వేరే గ్రామానికి(village) వెళుతూ, తన దగ్గర ఉన్న చిన్న వజ్రాల సంచీని(Diamonds Pouch) సోమయ్యకి జాగ్రత్త గా దాచమని అతని పైన నమ్మకంతో ఇచ్చాననీ, తాను తిరిగి వచ్చాక సోమయ్య తిరిగి తన వజ్రాలను తనకు ఇవ్వట్లేదనీ చెప్పాడు. సోమయ్య మాత్రం అతని వజ్రాలు అతనికే తిరిగి ఇచ్చేసానని చెప్పాడు. ఇద్దరూ నమ్మదగినట్టుగానే(Trustworthy) అనిపిస్తున్నారు. కానీ, ఎవరో ఒకరు అబద్ధం చెబుతున్నారు.అది ఎవరు?! అనేది తెలియలేదు రాయలవారికి! 'సాక్షులెవరైనా ఉన్నారా' అని ప్రశ్నించగా, సోమయ్య తన పనివారు(servants) ఇద్దరు ఆ సమయంలో అక్కడే ఉన్నారనీ, వారిముందే నీలకంఠంకి అతని వజ్రాలు ఇచ్చేసాననీ చెప్పాడు. ఆ ఇద్దరు పనివారిని పిలిచి ప్రశ్నించగా వాళ్ళు "అవును, సోమయ్య వజ్రాల సంచీ నీలకంఠంకి తిరిగి ఇవ్వటం చూసాము" అని చెప్పారు. అప్పుడు, రామలింగడు నీలకంఠంనూ, సోమయ్యనూ ప్రశ్నించి వజ్రాలు ఉన్న ఆ సంచీ ఎర్ర రంగులో(red color) ఉందని తెలుసుకున్నాడు. అప్పుడు వారిద్దరినీ వేరే గదిలోకి పంపి పనివారిద్దరినీ విడి, విడి గా పిలిచి ప్రశ్నించినా 'ఎరుపు ' అనే సమాధానం చెప్పారు. ఇంకేముంది! నీలకంఠమే అబద్ధమాడుతున్నాడని భావించారు సభికులు. ఐనా, ఏదో అనుమానం వీడని రాయలవారు ఆ తగవు(Dispute) ని పరిష్కరించమని తెనాలి రామలింగనికి అప్పచెప్పారు.

అప్పుడు తెనాలి రామలింగడు రెండు కుండీలను(flower pots) తెచ్చాడు. చెరొక కుండీని ఇస్తూ "ఇవి మూడు రోజుల్లో(3days) మొలకెత్తే పొద్దుతిరుగుడు విత్తనాలు(sunflower seeds)గల కుండీలు. అబద్ధమాడేవారి

కుండీలోని విత్తనాలు మాత్రం మొలకెత్తకుండా ఉండేలా ఇవి మంత్రించబడ్డాయి. కనుక 3 రోజుల తర్వాత మీ ఇద్దరి కుండీలు పరీక్షించి మీ తగవు పరిష్కరిస్తాము " అని చెప్పాడు.

ఇద్దరూ చెరో కుండీ తీసుకుని తమ తమ ఇళ్ళలోకి వెళ్ళారు! మూడురోజుల తర్వాత ఇద్దరి కుండీల్లోనూ ఏమీ మొలకెత్తలేదు. అప్పుడు చేసేదేమీ లేదని నీలకంఠం అలాగే తన కుండీని సభకు తీసుకువచ్చాడు. సోమయ్య మాత్రం మొలకెత్తిన పొద్దుతిరుగుడు మొక్కలని ఆ కుండీలో నాటి సభకి తీసుకువచ్చాడు.

ఆ కుండీలను చూడగానే తెనాలి రామలింగడు సోమయ్య వైపు చూపిస్తూ "సోమయ్యే అసలు దోషి!" అని ప్రకటించాడు. ఆశ్చర్యపోయి చూస్తున్న సభికులకు ఇలా వివరించాడు..."అసలు నేను కుండీల్లో విత్తనాలే వేయలేదు! అందుకే అవి మొలకెత్తలేదు!! తాను అబద్ధమాడటం వల్లే మొలకెత్తలేదని నమ్మి సోమయ్య ఆ కుండీలో మొక్కలు నాటి మోసం చేయాలని ప్రయత్నించాడు. అదే, నీలకంఠం మాత్రం నిజాయితీగా ఖాళీ కుండీతో వచ్చాడు!" దాంతో ఒక్కసారిగా సభలో అందరూ ఆశ్చర్యపోయారు! ఇక తప్పని పరిస్థితుల్లో సోమయ్య నీలకంఠం కి క్షమాపణ(sorry) చెప్పి, తన పనివారితో , ఎరుపు రంగు గల వజ్రాల సంచీ ఇవ్వగా చూసినట్టు అబద్ధపు సాక్ష్యం చెప్పించాననీ అంగీకరించాడు! (Admitted/accepted)!

అప్పుడు రాయలవారు, రామలింగని యుక్తికి(knack) సంతోషించి, నీలకంఠం యొక్క వజ్రాల సంచీని తిరిగి ఇచ్చేయమని సోమయ్యని ఆజ్ఞాపించాడు(Ordered).అబద్ధం చెప్పి మోసం చేయాలని ప్రయత్నించినందుకు సోమయ్యని దండించాడు(punished). తెనాలి రామలింగడి చాతుర్యము(tactics)ను అందరూ ప్రశంసించారు(appreciated)! పిల్లలూ! కథ చదివారుగా ?! ఇప్పుడు మీరు కొత్తగా నేర్చుకున్న తెలుగు పదాలెన్నో లెక్క పెట్టి(count) చూడండి! అలాగే ఈ కథలో మీరు నేర్చుకున్న నీతి(Moral of the story)) ఏమిటో మీ అమ్మానాన్నలతో చర్చించండి(Discuss) !

****



సరదా సమయం

# FUN TIME

## Interesting facts!

1. Kangaroo is the only animal that cannot walk backwards!



కంగారూ తన వెనుకవైపుకు నడువలేదు.

2. In a person's life time, He eats 50,000pounds of food. It's the weight of 5 elephants.



ఒక మనిషి తన జీవితకాలంలో 50,000 పౌండ్ల ఆహారం తింటాడని అంచనా! అంటే, దాదాపు 5 ఏనుగుల బరువంత ఆహారం!

**Ask your friends:**
Why do cows wear bells?!-------
--Because their 'horns' don't work!



**Check it:**
A quarter has 119 grooves on its edge! Cunt and check how many A dime has?!

70% of earth is covered with water!
Still, Only 1% of the water is drinkable!—So Kids, Don't waste water!



భూమి 70% పైగా నీటి తో నిండి ఉంది! ఐనప్పటికీ, తాగటానికి పనికి వచ్చే మంచినీరు మాత్రం అందులోని ఒక్క శాతం (1%)మాత్రమే!!అందుకే నీటిని వృధా చేయవద్దు!



Bamboo can grow about 1 inch in 1 hour!
వెదురు 1గంట(hour) లో 1అంగుళం (inch) పెరుగుతుంది!



## Riddle Time!

1. Forward I'm so much and heavy. But, Backwards I'm not!

Can you guess what am I?!

2. What gets wetter as it dries?!

3. Which state is round on both sides but high in the middle?! (-Think well!)

4. We see it once in a year, twice in a week but never in a day... What is it?!

5. Two mothers and two daughters went to shopping and bought each a bracelet. They got only 3, still each of them have one. How?! (-Read again)

6. I have an eye but still can't see anything? What am I?!

7. You have it, you **don't** share it. If you share it, you don't have it...What is it?!

Answers: 1.Ton 2.A Towel 3.Ohio
4. Letter 'E' 5.They are grandma, mom and daughter
6.Needle 7.A Secret



# శ్రీరామ నవమి ఉత్సవాలు

## శ్రీ సీతారాముల కళ్యాణం చూతము రారండీ!

**TARANGiNi has organized "SriSeetaRama Kalyaanotsavam" on the occasion of Sri Rama Navami on** Saturday, April 20th at 10 AM **in Cincinnati Hindu Temple.**

**On this occasion, the idols of deities- Lord Rama and Sita were decorated in grand silk clothes and colorful flowers. Amidst of chanting of Veda Mantras, The Utsavam was performed and the entire temple wore an auspicious festive look. The delicious offerings by food volunteers made a perfect wedding luncheon.**













**తరంగిణి, శ్రీరామ నవమి సందర్భంగా ఏప్రిల్ 20, 2013 న 'సిన్సినాటి హిందూ టెంపుల్ ' లో నిర్వహించిన శ్రీ సీతారామకళ్యాణం అంగరంగ వైభోగంగా జరిగింది. లోక కళ్యాణార్థం జరిపే ఈ వేడుకకు సిన్సినాటి తెలుగువారందరూ హాజరై తమ భక్తిప్రపత్తులు చాటుకున్నారు**

సాహితి

# రానీ క్రోధాన్ని...!

-Deepthi Srinivas Pendyala

deepthinivas@gmail.com



ఒక్క క్షణం ఉలిక్కిపడ్డానురా చిట్టి తల్లీ...
పసితనం పరిచిన నీ కన్నుల్లో తళుక్కుమన్న క్రోధాన్ని చూసి!
మరుక్షణం ఉలికిపాటు కాస్తా మాయమయ్యింది వాస్తవం మెరిసి!

రానీ కన్నుల్లోకి మెల్లగా క్రోధాన్ని,
ఆ పై నెమ్మదిగా కాసింత కాఠిన్యాన్ని!

చల్లని వెన్నెలను పోలు నీ కన్నుల కొలను లో
నిప్పులు చెరిగే సునామీలాంటి చూపులే నీకు శ్రీరామరక్ష!

పిల్లగాలి వీచినంతనే అల్లల్లాడు నీ కనుపాపల వరుసతో
విసురుగ విసిరే క్రోధపు చూపుల చురకత్తులే నీకు శ్రీరామరక్ష!!

ఇంట సిరులొలికే శ్రీ మహాలక్ష్మివైనా
బయట చదువుల సరస్వతి వైనా
దారిలో ధైర్య దుర్గగా, భవితలో భద్రకాళి గా

కపటాన్ని నీ కనుసన్నలతో కోసు దూరములో నిలబెట్టి,
కల్మషాన్ని నీ చూపుల అగ్ని వర్షం తో శుద్ధి చేసి,
కదలికలో కనకదుర్గ ని తలపించాల్సింది ఈ వాడి పసి కన్నులేగా!!

*****


Telugu Association of Greater Cincinnati


Telugu Association of Greater Cincinnati







# రమణీయం...ఈ తరంగణీయం...



TARANGINI
Telugu Association of Greater Cincinnati




TARANGINI
Telugu Association of Greater Cincinnati





TARANGINI
Telugu Association of Greater Cincinnati


TARANGINI
Telugu Association of Greater Cincinnati


Association of Greater Cincinnati







TARANGINI
Telugu Association of Greater Cincinnati






TARANGINI
Telugu Association of Greater Cincinnati


Happy Ugadi Happy Ugadi Happy Ugadi Happy Ugadi
Raji Reddy & Vineetha Kandi
Wishes All TARANGiNi Members...
ఉగాది శుభాకాంక్షలు!


Curries
THE FLAVOR OF INDIA
Manan Raval - Hiral Agrawal
11963 Lebanon Rd. • Cincinnati Ohio 45241
Tel: 513.956.5678 • cincinnaticurries@gmail.com

# HIGH SCHOOL STUDENTS ACCOMPLISHMENTS

**National History Day Competition:** The History Day competition challenges students to research historical topics related to an annual theme. This year's theme was "Turning Points in History."



## 1. Sritej Devineni & Vardhan Avasarala

They both got selected for National Alternates at the State-level '**National History Day'** contest held at Ohio State University this year!



## 2. Sai Madichetty, Shreetej Reddy and Gokul

They made it to the State-level **National History Day contest** held at Ohio State University.

Sai Madichetty, Shreetej Reddy and Gokul Mason High School Senior Group received honorable mention for their work "The Man behind the Atom Bomb" at the National History Day in Ohio contest held at The Ohio State University Columbus!

## 3. Vignesh Gogineni



NSF Junior Spelling Bee 2012 in Cincinnati and won the first place.
NSF Geography Bee 2012 in Louisville and won the first place.

Vignesh qualified for the nationals in both these categories and participated in The NSF Nationals in August, 2012

Vignesh was also selected by USTA (United States Tennis Association) to participate in the 10 and under RTC (Regional Training Center) camp that was held in April, 2012 at Indianapolis.

## 4. Vineet Sai Prasad





Vineet Sai Prasad won the American Founding Award- Ashbrook Center for Public Affair for his topic "Declaration of Independence: A Document of Our Past" at the National History day contest.

He also won the Superior State award at Ohio Academy of Science in recognition of his Science project " Fat Sensitivity and Body mass Index - Is there a link".

**Congratulations!**

# GRADUATING SENIORS-2013

From TARANGiNi community, 5 seniors are graduating from the High School. Congratulations and Wishes to all these students to get the brightest opportunities on their way and success in all of them. All the best!



**-Abhishek Ravinuthala**
**College: University of Kentucky pre-med Biology honors**
**Achievements: National Merit Finalist**



**Anirudh Vadlamani-**
**College: The Ohio State (Honors program of Arts & Science)**
**Achievements: Mason High School Tennis Varsity team**



-Aditha Reddy
College Confirmed: Neomed
Hobbies: Writing and reading



**-Chandana Ravipati**



**Sai Prasanna Thota-**
**Hobbies: Reading and Playing Violin**

# కాదేదీ అనర్థం! (హాస్య కథ)

**Written By: Deepthi Srinivas Pendyala**

**deepthinivas@gmail.com**

ఉదయాన్నే లేచినప్పటి నుంచీ ప్రణతి మహా అసహనంగా ఉంది. కాలు గాలిన పిల్లి లా, చేయి తిరిగిన 'కుక్క' చేతిలో గరిటలా అటూ, ఇటూ అస్థిమితంగా తిరుగుతూంది. మధ్య, మధ్యలో హస్త భూషణాన్ని తడిమి, ఏదో చెక్ చేసుకుంటూ, లయ తప్పకుండా నిట్టూరుస్తూ ... "ఛీ, ఛీ పాడు మనుషులు, ఎవర్నీ నమ్మకూడదు" అని ఒకసారి, "లాభం లేదు, తాడో పేడో తేల్చేయనూ" అని మరో సారి గొణుక్కోవటం వినిపిస్తూనే ఉంది శ్రీకర్ కి!

కానీ, అతని పరిస్థితీ ఎవరైనా ఓర్పు చేసుకుని ఓదార్పు యాత్రకి వస్తే భోరుమని ఏడ్చేసే పరిస్థితే! నిన్నటి ఉగాది పండుగ కి ప్రణతి చేసిన స్పెషల్స్ ముఖ్యంగా అదేంటో... రంగూ, రుచీ, వాసనా ఏదీ మ్యాచ్ అవకున్నా 'ఉగాది పచ్చడి' అని భార్యామణి నొక్కి వక్కాణించటం తో కామోసనుకుని వెర్రి వెంగళప్ప లా జుర్రుకుని మరీ తిన్నాడు పాపం ! అది కాస్తా తన ప్రతాపం చూపటం తో విరోచనాలు అయ్యేసరికి రాత్రంతా నిద్రే లేదు! విజయనామ సంవత్సరం లో కెరీర్ లో విజయ యాత్రలు ఉంటాయని పంచాంగ శ్రవణం లో శాస్త్రులుగారు చెప్తే ఉత్సాహంగా ఉన్న వాడు కాస్తా ఇలా రెస్ట్ రూం పై దండయాత్రలు చేయాల్సి రావటంతో నీరుగారిపోయాడు!

ప్రణతి మాత్రం భర్త స్థితీ, గతీ పట్టించుకునే మూడ్ లో లేదు. క్షణ, క్షణానికి ఆమె గొణుగుడు కాస్తా తారా స్థాయి కి చేరటమూ, ఆ పై శాపనార్థాల స్థాయి కి మారటమూ జరిగింది. దాంతో ఇక శ్రీకర్ కి లేవక తప్పలేదు!

అతను బ్రష్ చేసుకునేలోపు టీ చేద్దామని ప్రణతి కిచెన్ లో స్టవ్ దగ్గరికి వెళ్ళింది! శ్రీకర్ "ఏమయ్యింది ప్రణీ" అని పద్ధతిగా పరామర్శించబోయాడు...అంతలోనే నాలుక కరుచుకున్నాడు...అసలే మంట మీదున్న ప్రణతి చురుక్కున చూసింది ...ఆ కోపానికి స్టవ్ వెలిగిపోయింది ఆన్ చెయ్యకుండానే ! "వావ్! తన చూపుకి అంత పవరుందా" అని ఒక్క సెకండ్ 'హా'శ్చర్యపోయి, అంతలోనే తన కోపం మోడ్ లోకి వెళ్ళిపోయింది. శ్రీకర్ మాత్రం చటుక్కున దిద్దుబాటు చర్యలు తీసుకుని భార్యామణి ని "ఏమయ్యింది సిరీ!" అని పిలుపు మార్చి అడిగాడు.

అవును మరి! ఐఫోన్ 4S రిలీజ్ అయిన రోజుల్లోనే ప్రణతి తనని "ప్రణీ" అని కాకుండా "సిరీ" అని పిలవాలని హుకుం జారీ చేసింది...అదేమంటే తన చిన్నప్పుడు అందరూ తనను 'సిరీ' అనే ముద్దుగా పిలిచేవారనీ...తనకే పాతగా తోచి నచ్చక ఇంట్లో అలవాటు మార్చాననీ...ఇప్పుడు ఐఫోన్ పుణ్యమాని సిరి పేరు కి క్రేజ్ వచ్చింది కనుక తనని తిరిగి అలాగే పిలవాలని అతన్నీ, ఇంట్లో దాదాపు అందరినీ ఒప్పించింది. కొంచెం

కష్టమైనా, శ్రీమతి ముచ్చట కాదనలేక అలాగే అలవాటు చేసుకున్నాడు. కానీ, అపుడప్పుడూ పాపం అలవాటైన పాతపిలుపు తో పిలిచి స్టవ్ లూ గట్రా వెలిగేలా చేస్తుంటాడిలా!

ఎంతకీ ప్రణతి నుంచి సమాధానం రాకపోయేసరికి తన కలకంఠి ని ఇంతగా కలత పెట్టిన విషయం ఏమయ్యుంటుందో అని ఆదుర్దా పడ్డాడు శ్రీకర్! తిరిగి తనే అనునయంగా ప్రశ్నించాడు "ఏం జరిగింది సిరీ, ఎవరి మీదా కోపం?" టీ లాగే కనబడుతున్న పదార్థాన్ని ధైర్యంగా సేవిస్తూ!

ప్రణతి చిరచిరలాడుతూనే మరొక్కసారి హస్తభూషణాన్ని చెక్ చేసుకుని ఉపోద్ఘాతంగా "ఆ చందన లేదూ!" అంది. శ్రీకర్ "అవును! చాలా మంచమ్మాయి అని చెప్తుంటావు" అన్నాడు...

"అవునండీ అలాగే భ్రమ పడ్డాను. 'ఫేస్ బుక్' లో నా పోస్ట్ లన్నిటికీ ఇంతవరకూ 'లైక్స్ & కామెంట్స్ పెట్టేది, అందుకే మంచిదనే అనుకున్నాను. నేనూ అలాగే తను పెట్టిన చెత్త పోస్ట్ లన్నిటికీ రెస్పాండ్ అయ్యాను. నిన్నటికి నిన్న ఆ చందన తన కుక్కపిల్లకి 40రోజులకే 28 పప్పీపళ్ళూ వచ్చేసాయని చెప్తూ కుక్క పళ్ళ ఫోటో పెడితే నేను 'కంగ్రాట్స్' ఎంత ఆర్ద్రంగా చెప్పానూ! మరి నిన్న సాయంత్రం, నేను మన కుక్కపిల్ల 'జూలీ ' ఉగాది పచ్చడి తింటున్న ఫోటో పెడితే తను కూడా 'వావ్' అనైనా అనాలి కదా .... అహ్ ! అనలేదు సరికదా కనీసం లైక్ కూడా చేయలేదు తెలుసా?!" ప్రణతి మాటలు వింటున్న శ్రీకర్ కి నవ్వాలో ఏడవాలో అర్థం కాక "ఏంటీ? ఐతే పొద్దున్నించీ ఆ రుసరుసలు ఫేస్ బుక్ ప్రభావమా? " అని బోల్డంత ఆశ్చర్యంగా అడిగి హాయిగా నిట్టూర్చాడు.

మనసు తేలిక పడి మరో బరువేదో గుర్తు రాగా, తన పని మీద తను రెస్ట్ రూం దర్శనం చేసుకుని వచ్చేసరికి ప్రణతి బ్రేక్ ఫాస్ట్ కోసం చేసిన ఇంచుమించు ఉప్మా లాగే ఉన్న జిగురు పదార్థమేదో డైనింగ్ టేబుల్ పై పెడుతూ, విసురుగా అంటూంది "ఆ, అంతేలెండి! మీకు ఫేస్ బుక్ అంటేనే గిట్టదని తెలిసీ ఏదో అర్థం చేసుకుంటారనీ చెప్పాను చూడండీ, నాకూ బుద్ధి లేనిది. ఐనా... జూలీ ఫోటోకి రెస్పాండ్ అవలేదని మాత్రమే కాదు చందనపై నాకు కోపం! నాకు మీ పై ప్రేమంటూ ఒకటి ఏడ్చింది కదా! మీ విషయం లోనూ అలాగే ఇగ్నోర్ చేస్తే ఏదో కోపమొచ్చేసింది ! మీకు **ఇంతలా విరోచనాలవుతున్నాయని** నిన్న రాత్రనగా పోస్ట్ చేసానా?! ఇప్పటివరకూ, ఇదిగో 256మంది రెస్పాండ్ అయ్యారు చందన తప్ప ..."

ఒక్కసారిగా అదిరిపడ్డాడు శ్రీకర్ "ఏంటీ? నాకు విరోచనాలవుతున్న విషయం కూడా ఫేస్ బుక్ లో ఉన్న నీ రెండున్నర వేల 'ఫ్రెండ్స్ ' కి అనౌన్స్ చేసావా?!

ప్రణతి గడుసుగా అంది "మీరు మరీను! నా ఫ్రెండ్స్ కి మాత్రమే చెప్పటానికి అదేమైనా నా విషయమా? మీ విషయం కనుకే 'వాల్ టు వాల్' మీ వాల్ పై కూడా వచ్చేట్టు పోస్ట్ చేసాను. ".

శ్రీకర్ తల పట్టుకున్నాడు "హా! హతవిధీ!!" అంటూ! ప్రణతి మాత్రం తన హస్తభూషణమైన ఐఫోన్ తో జిగురు-జూలీ ఫోటోలు తీసుకుంటూంది మళ్ళీ ఏదో పోస్ట్ చేయటానికి!

****** Feedback on this story: deepthinivas@gmail.com



## తరుణీ తరంగిణి!

ఎందరో ధీర వనితలు! చరిత్ర ను తరచి చూస్తే రుద్రమ దేవి, ఝాన్సీ రాణి లాంటి ఊహ కందని మహాద్భుత వ్యక్తిత్వాలు, మన సింపుల్ లైఫ్ కి భిన్నమైన జీవితాలు! వారి జీవితాల్లో అనుక్షణం పొంచి ఉండే ప్రమాదాలు, ముళ్ళ కిరీటాల్లా అంటి పెట్టుకుని ఉండే ప్రజాసమస్యలు, ఏ క్షణాన ఏ తిరుగుబాటు రానుందో, అంత:పురం లోని అంతర్గత శత్రువులెవరై ఉంటారో, ఏ ఆహారం లో విషప్రయోగం జరిగిందో! ఈ ఒత్తిడులన్నీ ఎదుర్కోవటానికి ఏ కౌన్సిలింగ్స్ తీసుకునేవారో కదా?!... ఎక్కడికక్కడ చక్కటి పాలనతో పాటు "ఆడ దాని చేతిలో సామ్రాజ్యమా" అంటూ మిగతా శత్రురాజులు అందరూ ఏకమై దాడి చేసి రాజ్యం చేజిక్కించుకోటానికి అవకాశం కోసం ఎదురుచూసే క్లిష్ట పరిస్థితిల్లోనూ ముప్పయ్యి ఏళ్ళపాటు (30Yrs) శత్రువుల కన్ను పడకుండా, పడి యుద్ధాలు చేసినా.... ఒకటా, రెండా, ఎన్నో యుద్ధాలలో వీరోచితంగా పోరాడి గెలిచి ఒంటి చేత్తో రాజ్యాలు ఏలిన రుద్రమలు ఏ **'మేనేజ్ మెంట్ గురు** ' టిప్స్ తీసుకునేవారో కదా?! అంతటి ధృడమైన వ్యక్తిత్వం కోసం ఏ **పర్సనాలిటీ డెవలప్ మెంట్ క్లాసెస్** తీసుకుని ఉంటారు?!?!

ఆ తర్వాత రాజరికాలు అంతరించాయి, డెమొక్రసీ(Democracy) వచ్చాక తొలి మహిళా ప్రధానిగా ఇందిరాగాంధి 15యేళ్ళ పైనే పనిచేసి ఇండియా ను గొప్ప స్థితి కి తీసుకెళ్ళే క్రమంలో ఎన్ని కఠిన నిర్ణయాలు, సొంత పార్టీలో అంతర్గత విభేధాలు, మళ్ళీ ఇక్కడా పాకిస్తాన్ తో యుద్ధం, గెలుపు, బంగ్లాదేశ్ ఏర్పాటు... అత్యంత వివాదాస్పదమైన 'ఆపరేషన్ బ్లూస్టార్ ' (చివరకు ప్రాణాలు కోల్పోయిందీ దీనివల్లే కదా! ) ...ఇంతటి ఒత్తిళ్ళు తట్టుకోవటానికి ఏ **స్ట్రెస్ మేనేజ్ మెంట్ కోర్స్** చేసుంటారో కదా?!

నిజమే, రాజరికపు కుటుంబాల్లో పుట్టి , రాజకీయ నేపథ్యాల్లో పెరగటం మూలాన ఆ తెగువ, ధైర్యం, ధృఢ వ్యక్తిత్వం అలవడి ఉంటాయి.

ఇంకా చూసామంటే, మన ముందు తరాల్లో, మామూలు కుటుంబాల్లోనూ మన అమ్మమ్మల, నానమ్మల తరాల వరకూ వాళ్ళ ఓపికలు మెచ్చుకుని తీరాల్సిందే! ఎవరికి వారికుండే పది మంది పిల్లలే కాక, అలాంటి రెండు మూడు కుటుంబాలు కలిసి ఉండటం, లేచినప్పటి నుంచీ మళ్ళీ నిద్దరోయే వరకూ ఒక క్రమశిక్షణ తప్పని పద్ధతుల్లో జీవన విధానం, పైగా మధ్యమధ్యలో వచ్చీ పోయే బంధువులూ, సెలవులకనో, పురిటికనో వచ్చే ఆడపడుచుల కుటుంబాలూ, వీటన్నిటి మధ్యా ఎక్కడా క్రమం తప్పని టైమింగులు మేనేజ్ చేయటమూ వారి

'మల్టీ టాస్కింగ్ స్కిల్స్ ' నే చూపెడుతున్నాయి కదా! గ్రైండర్లూ, కుక్కర్లూ, ఆఖరికి స్టవ్స్ లాంటి ఏ ఉపకరణాలు(kitchen appliances) లేకున్నా ఎంతో ఓపిగ్గా, సహనంతో, ముఖ్యంగా , చాలా ముఖ్యంగా... సంతోషంగా, ఉల్లాసంగానే అన్ని పనులూ చేసుకునే వారు! మళ్ళీ టిఫిన్స్, భోజనాలు, పిండివంటలూ, సాయంకాలం కాగానే అంతమంది పిల్లలను నీట్ గా రెడీ చేసి జంతికల్లాంటి స్నాక్స్ పెట్టడాలూ యివన్నీ చేస్తూ కూడా, ( సరే! పనిమనుషుల నుంచి హెల్ప్ ఉన్నా కానీ వాళ్ళ పనులేమీ తక్కువ ఉండేవి కాదు కదా)... ఇంత చేసినా వాళ్ళ ముఖాల్లో స్వచ్చమైన చిరునవ్వే తప్ప అలసట గా ఉన్న దాఖలాలే కనబడేవి కాదుట మరీ?! ఎలా సాధ్యమయ్యేవో కదా?! ఆ తరం వాళ్ళసలు ఇంత ఓపిక కోసం... ఇంటిపనులు చేస్తూ వాటి భంగిమల్లో ఇమిడిపోయిన యోగాసనాలు తెలీకుండానే చేయటం కాకుండా ఇంకా ఏ యోగా క్లాసులూ తీసుకుని ఉంటారు?! ఎక్కడా సంయమనం కోల్పోని ఈ స్థితప్రజ్ఞత కోసం ఏ **ఆర్ట్ ఆఫ్ లివింగ్ (Art of living)** క్లాసులు తీసుకుని ఉంటారు?!

అంతెందుకు?! మనకు జస్ట్ ఒక తరం ముందైన అమ్మలు, మన చిన్నప్పుడు ఓపిక కు మారుపేరుగా ఎలా ఎన్ని పనులు ఎంత ఉత్సాహంగా చేసేవారనీ?! మరి మన తరం వచ్చేవరకూ, అంతా స్పీడ్ గా పనులయిపోవటానికి ఎన్ని ఉపకరణాలో కదా! ఎంత టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది కదా! ఐనా, అవే 24గంటలే ఎందుకు సరిపోనట్టు అనిపిస్తాయో?! ముఖ్యంగా నవ్వుల్లో ఎంత కృత్రిమత ఉంటుందో? ఇక work ఒకటి add అయ్యిందంటే మొహాల్లో ఎంత ఒత్తిడో కదా?! ఎందుకంత తొందరగా అలిసిపోతామో , ఎందుకంత ఒత్తిడి గా ఉంటామో? ఎంత లగ్జరీ లైఫ్ గడుపుతున్నా సహజమైన నవ్వు మెల్లగా ఎందుకు కనుమరుగవుతుందో? ఇలా ఎన్నో ప్రశ్నలు... ఆలోచిస్తే మనకు ఎన్నో కారణాలు! అవన్నీ పక్కన బెట్టి, మనం ఏమీ కోల్పోకుండా, మన జీవితాన్ని స్మూత్ గా, ప్రశాంతంగా గడపటం కోసం మాత్రం ... మనలోనే ఉండే ఆనందాన్ని ట్రేస్ చేసి, ఎప్పటికీ మనతోనే ఉంచుకోవటం చాలా అవసరం. సహజత్వానికి దగ్గరలో ఉంటూ, అందులోని ఆనందం కోల్పోకుండా ఉండటం మనకు చాలా అవసరం. ఎందుకంటే, ఆనందాన్ని ఎక్కువగా అనుభూతి చెందడంతో ఒత్తిడి చాలా వరకూ తగ్గుతుంది. అదేంటీ?! సంతోషంగానే ఉన్నాము కదా అనిపిస్తుంది కదూ?! తరచి చూస్తే తప్ప తెలీని తేడా ఉంది సంతోషానికీ , ఆనందానికీ .....

సంతోషంగా ఉండటం వేరు ఆనందంగా ఉండటం వేరు. ఒక వస్తువు కొనుక్కుంటేనో, మనకి నచ్చినది దక్కితేనో కలిగేది సంతోషం. అదే, వర్షం పడుతుంటే, కాస్త బయటకి వెళ్ళి, తొలకరి జల్లుకి భూమి

పులకరించి వెదజల్లే మట్టి వాసన పీలుస్తే కలుగుతుంది చూడండీ ఓ చక్కటి అనుభూతి... అదే ఆనందం. పసిపిల్లలు మనని గుర్తించి పలకరింపుగా బోసి నవ్వులు రువ్వినప్పుడు కలుగుతుందే? అద్భుతమైన భావన... అదే ఆనందం. నిండు పూర్ణిమ రోజు చెట్ల చాటు నుంచి దోబూచులాడే చంద్రున్ని మైమరచి కాసేపు గమనిస్తుంటే కలిగే ఆహ్లాదమే ఆనందం.

మనిషి మెటీరీయలిస్టిక్ గా మారిన కొద్దీ మెదడు ఇలాంటి చిన్నవాటికి స్పందించటం మానేస్తుంది. అప్పుడే ఆనందం తగ్గటమూ, తద్వారా ఒత్తిడి ఎక్కువై అసహనం పెరగటమూ మొదలవుతుంది.

దేన్నైనా, ఎలాగైనా సాధించాలనుకుని వీలున్నన్ని దారుల్లో సాధించటం సంతోషాన్ని కలిగించినా, అది తాత్కాలికమే! నిజాయితీ గా మనకి కావలసినదాన్ని అందుకునే విధానం మనసుకు అంతులేని ఆనందాన్నే కలిగిస్తుంది. అలాగని సంతోషం తుచ్ఛమైనదనీ కాదు. కానీ సంతోషం వెనుక దుఃఖపు ఛాయలుండే అవకాశముంది. సంతోషం ముందు ఒత్తిడి పెరిగే అవకాశమూ ఉంది. సంతోషం కలుగని పక్షం లో అంతులేని వేదన మిగిలే చాన్సూ ఉంది! మనసుకి ఎక్కడా ఏ బాధా కలుగకుండా అయాచితంగా, అలౌకికంగా కలిగేది మాత్రమే ఆనందం. వ్యక్తి మనస్తత్వాన్ని బట్టి అభిరుచికి సంబంధించిన విషయాలేవో చిన్న, చిన్న విషయాలే ఐనా మనసుకి ఎనలేని ప్రశాంతత నూ, ఆనందాన్ని కలిగిస్తాయి.

ఇంకా చెప్పాలంటే... ఉదాహరణకి, సంప్రదాయమంటే ఎక్కువ మక్కువ ఉన్న వారి అభిరుచిలో మనసుకి సంబంధించినంత వరకూ సంతోష, ఆనందాలు ఇలా ఉండవచ్చు... ఒక న్యూ ఇయర్ డే రోజు కుటుంబాలతో, స్నేహితులతో కలిసి పార్టీ చేసుకుంటే కలిగేది సంతోషం. ఉగాదిరోజు ఉదయాన్నే ఉగాదిపచ్చడి నివేదించి భగవంతుని విగ్రహం దీపాల వెలుగు లో, పూలతో శోభిల్లుతున్న సమయంలో భక్తిగా నమస్కరించే సమయంలో కలిగే అలౌకికమైన భావనే ఆనందం.

మనిషికి సంతోషమూ ముఖ్యమే! ఆనందమూ అవసరమే!! ఏతావాతా మనకు అర్థమయ్యేదొకటే! అన్నిటికీ 'కీ' ఒక్కటే ... మనకు నచ్చినట్టు జీవితాన్ని మలుచుకోగలగటం. గమనిస్తే మనకు అత్యంత ఇష్టమైన విషయాలే మనకి అనందాన్నైనా, నిజమైన సంతోషాన్నైనా ఇస్తాయి. అలాంటప్పుడు, వీలున్నప్పుడల్లా మనకి నచ్చిన పని చేయటం... ప్రకృతిలో గడపటం కావచ్చు, మంచి పాటలు పాడుకోవటమే కావచ్చు, ఏదైనా ఫేవరేట్ ప్లేస్ కి

వెళ్ళటమే కావచ్చు, అమ్మా,నాన్నలతో మాట్లాడుతూ చిన్నప్పటి సరదా సంఘటనలు గుర్తు చేసుకుని నవ్వుకోవటమే కావచ్చు... ఇలాంటి చిన్న చిన్న విషయాలు మనలో ఒత్తిడి తగ్గించి మంచి మార్పు తెస్తాయి.

ఇక, దైనందిన జీవితంలో(daily routine) పాజిటివ్ భావనలకు మనసులో ఎక్కువ చోటునివ్వటం కూడా మనలో ఒత్తిడి తగ్గిస్తుంది. మన మనసుని కాస్త విశాలపరిచి చిన్న సాయానికి కూడా మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెప్పటం, నిజంగా మన వైపు తప్పు ఉండి ఉంటే తడుముకోకుండా క్షమాపణలు చెప్పటం, అహాన్ని పక్కనబెట్టి నచ్చిన వ్యక్తిని, నచ్చిన విషయాన్ని నిజాయితీగా ప్రశంసించటం లాంటి చిన్న చిన్న సంస్కారాలు మన మనసు పరిధిని పెంచి అనవసర విషయాలు మనసుని ఆక్రమించకుండా ఉంటాయి. ఇలాంటి చర్యలు మన ఆట్టిట్యూడ్ మీద మనకి భరోసా పెంచి, ఆత్మ విశ్వాసాన్ని పెంచుతాయి. ఇవన్నీ మనకి తెలిసినవే! నిజానికి, ఇలా థాంక్స్ అనీ, ప్లీజ్ అనీ, సారీ అనీ మ్యాజిక్ వర్డ్స్ వాడాలనీ చిన్నప్పటినుంచీ పిల్లలకు నేర్పుతాము కానీ పెద్దయ్యాక మనమే, ఒక్కోసారి ఆ మాజిక్ వర్డ్స్ మనస్ఫూర్తి గా కాకుండా మొక్కుబడి గా చెబుతుంటాము. సారీ చెప్పాలన్నా, మంచి ప్రశంస ఎవరికైనా ఇవ్వాలనుకున్నా... ఎన్నో ఇజాలు, అహాలు అడ్డొస్తాయి. దాంతో, అందులో చాలా పొదుపు పాటిస్తాము! కానీ, ఈ పాజిటివ్ భావనలు ఏవైనా ... పర్ఫెక్ట్ పెయిన్ కిల్లర్స్ గా పనిచేసే 'ఎండార్ఫిన్లు'( Endorphins) రిలీజ్ చేసి మన హృదయ కండరాలకు చక్కటి విశ్రాంతి ని ఇస్తాయి. ఒత్తిడి చాలా వరకూ తగ్గిస్తాయి! ఈ భావనలు ఇచ్చే చక్కటి చిరునవ్వు... ఆహ్లాదంగా, ఉల్లాసంగా, ఆత్మీయంగా నవ్వే ఒక్క నవ్వు మనలో అద్భుతమైన మార్పు ను తెస్తుంది. ఎక్కడో కాకుండా మన మనసులోనే ఉన్న ఆనందాన్ని గమనించి అనుభూతిలోకి తెచ్చుకుంటే చాలు..ఎప్పటికీ ఆనందం మన సొంతం! **- By: Deepthi Pendyala- deepthinivas@gmail.com**

*****

మీకు తెలుసా?! ఒకరోజులో, మన సింక్ లోని వాడేసిన గిన్నెలన్నీ చేతితో కడగటానికి పట్టే నీరు- 27 గ్యాలన్స్ ఐతే అదే పనికి ఒక ఎఫెక్టివ్ డిష్-వాషర్ ఐతే కేవలం 4 లేదా 5 గ్యాలన్స్ నీటిని మాత్రమే వాడుతుంది.

Know what?! If a day's full of dirty dishes are washed by hand, it would take minimum 27 Gallons of water. But, an efficient dishwasher can do the same in just 4 to 5 Gallons!

Physician Associates of Kemper

WISHING YOU

**HAPPY UGADI**



**Radhika Donepudi, M.D**

Board Certified Family Physician

140 West Kemper Road

Springdale, OH 45246

Ph: 513-671-2902


Happy Ugadi Happy Ugadi Happy Ugadi Happy Ugadi
Dr. Shyam and Radhika Allamaneni
Surgical Oncologist
Wishes All TARANGiNi Members...
ఉగాది శుభాకాంక్షలు!



BOMBAY GROCERS INC
Quality Indian Groceries
11965 Lebanon Rd
Sharonville, OH 45241
Phone : 513-733-5050
Fax : 513-733-1302
Business Hours.
OPEN 7 DAYS A WEEK
9 AM TO 9 PM

# Professional Accounting & Consulting

**Certified Public Accountants**

- Business and Personal Tax Filings.
- Payroll
- Accounts Receivable and Payable
- 501 C(3) Filing and Compliance
- Churches
- Not-for Profit
- Gas stations and small businesses
- Estate Planning
- Trusts, Wills and Tax Planning

6406 Thornberry Ct, #220A
Mason, OH 45040
satishcpa@pafohio.com
Tel: 513-587-4000
Fax: 513-672-9478




## Satish Gangam , CPA, ACA

Certified Public Accountants

CPA
America Counts on CPAs®

# Best in Class™ Education Center

*Give your child the gift of a lifetime*

## Enrichment Programs

- Comprehensive Math and English curricula for preschoolers through twelve grade students (PreK-12)
- Small class sizes to suit individual needs and abilities
- Weekly assessments and progress evaluations

## Coming Soon...

New Best in Class center will be coming soon in Mason, Ohio. Unlike other programs, this is made especially for U.S School curriculum.

**Grand opening special: 1 month off.**

Contact for details!
(513) 304-0976
5142 Cedar Village Dr., Mason, Ohio 45040

## Private Tutoring



- Provide 1 on 1 instruction
- Receive tailored assistance
- Increase knowledge and performance in current course materials

## SAT/ACT PREP

- Analyze quantitative problems
- Improve writing skills
- Build strong vocabulary



## Gifted Test Prep

- Test taking strategies, sample questions
- ITBS, CogAT, PRISM, Quest, MERLIN, ESP

Math · English · SAT · ACT · Test Prep

www.BestInClassEducation.com

**New center with experienced Teachers and Advanced programs**
**Specialized in Gifted & Honors Test Prep**

# M² MATH SQUARED EDUCATION






***Math Squared*** **individualized and self-motivated learning program is specially designed for Pre-K to 6th graders to**

- ✓ Improve overall math skills,
- ✓ Build solid conceptual foundation,
- ✓ Develop strong problem solving ability,
- ✓ Stimulate divergent and creative thinking,
- ✓ Strengthen self-esteem by working out challenges
- ✓ Explore the world of logic and geometry proposition,
- ✓ And, experience the power of math and enjoy it.




**Contact: Lakshmi Vytla**
**(513) 234-4492 or 304-0976**
**www.Mason-Mathsquared.com**
**Email: lakshmi@mason-mathsquared.com**

**5142 Cedar Village Dr. Mason, OH 45040**

Special Offer: $50 off first month
3 month signup required

**Mason Math Squared & Best in Class brings the power of Learning!**

## NIVA GROCERS

Open 7 days from 11AM to 8:30 PM

**$5.00 off**

When you spend $50* or more

6182 Tylersville Rd.
Mason, OH 45040
(513) 234–0888

11974 Lebanon Rd.
Sharonville, OH 45241
(513) 563-6482

* Rice and atta not included



## NIVA GROCERS

Open 7 days from 11AM to 8:30 PM

**$2.00 off**

When you spend $25* or more

6182 Tylersville Rd.
Mason, OH 45040
(513) 234–0888

11974 Lebanon Rd.
Sharonville, OH 45241
(513) 563-6482

* Rice and atta not included



SHAFIQUE GHASLETWALA
969 Reading Rd
Suite D
Mason, OH 45040

## Ruby Travels LLC

"We will show you the world."

Air • Cruises • Tours • Packages

Phone: 513-204-2838
513-309-0765
Open 7 Days A Week

Fax# 513-672-0014
E-mail: rubytravelsagency@yahoo.com


Dr.RangaSai Brahmamdam
Wishes
All TARANGiNi Members…
HAPPY UGADI!


BEST TASTE
SWAD
IN TOWN
PATEL BROTHERS
"Celebrating Our Food....Our Culture"
11985 LEBANON RD.
SHARONVILLE
OH 45241
Tel: 513.769.0400
Fax: 513.769.0415


Dental Care for the whole family
OPTIMAL
FAMILY DENTAL
Dr. Meera Thunga, DDS
969 Reading Rd. Ste. J, Mason, OH 45050
www.ofdental.com
smile@ofdental.com
PHONE: 513-770-0063
Middletown
BUTLER COUNTY
Mason
Michael A Fox Hwy
Beckett Ridge
West Chester
Optimal Family Dental
N

Ohio GI

Ohio Gastroenterology &
Liver Institute
*Global expertise, local care*

**Ohio Gastroenterology & Liver Institute**

**wishes you a**

# HAPPY UGADI



## Ravi Ravinuthala, MD, MRCP(UK)

Board certified in
Gastroenterology and Transplant Hepatology

Director, *Liver Clinic at Ohio GI*
Director, *Mercy Health Liver Center*
Associate Professor of Gastroenterology,
*University of Kentucky, Lexington, KY*
Medical Director, *UK Liver Transplant Clinic*

***Comprehensive care for all gastrointestinal & liver problems***

**8271 Cornell Rd, Ste 730, Cincinnati, OH 45249**
**4746 Montgomery Rd, Cincinnati, OH 45212**


Dr. Santosh & Manju LIKKI
(Nethra Incorporation)
Wishes
Tarangini Members
HAPPY UGADI!